# Press Note
## Missing Mobiles Recovery through CEIR Portal
## NTR Police Commissionerate

NTR జిల్లా పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు, ప్రజల వద్ద నుంచి దొంగిలించిన లేదా వారు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను CEIR( Central Equipment Identity Register)పోర్టల్ ద్వారా రికవరీ చేయడం జరుగుతోంది. ఇందులో భాగం గా ప్రజలు పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్స్ గురించి పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా, పోలిస్ వారు సదరు ఫిర్యాదును నమోదు చేసుకొని, ఫిర్యాది యొక్క బిల్ లో గల IMEI నెంబర్ లను, అడ్రస్ ప్రూఫ్ లను CEIR పోర్టల్ నందు నమోదు చేయగా, ఒక Acknowledgement నెంబర్ ఇస్తారు. సదరు ఫిర్యాదును TSP(Telicom Service Provider) వారు పరిశీలించి, సదరు మొబైల్ యొక్క IMEI నెంబర్ లను బ్లాక్ చేసి, దానిని ప్రస్తుతం ఎవరు వాడుతున్నారో వారి యొక్క వివరాలను, పోలీస్ వారికి తెలియజేస్తారు. అలా తెలుసుకున్న మొబైల్ ఫోన్ లను పోలీస్ వారు రికవరీ చేసి, IMEI నెంబర్ ను తిరిగి "Unblock" చేసి ఫిర్యాదికి ఇస్తారు. ఇందులో భాగం గా NTR జిల్లా పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు, ఇప్పటి వరకు ఇలా వచ్చిన ఫిర్యాదులను సైబర్ క్రైమ్ పోలీస్ వారు నమోదు చేసుకొని, అందులో ఇప్పటివరకు నాల్గు విడతలు గా రికవరీ చేసి ఇవ్వడం జరిగినది. ఈ రోజు అనగా ది.12-08-2025 వ తేదీన ఐదవ విడతాగా 600 మొబైలు ఫోన్ లను ఫిర్యాదు దారులకు ఇవ్వడం జరుగుతోంది, రికవరీ చేసిన మొత్తం మొబైలు ఫోన్ ల విలువ సుమారుగా రూ. 70 లక్షలు వుండవచ్చు. ఇప్పటి వరకు మొత్తం **2,500** మొబైలు ఫోన్ లను రికవరీ ఇవ్వడం జరిగినది. కాబట్టి ప్రజలు సదరు CEIR సేవలను వినియోగించుకొని, పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ లను తిరిగి పొందవలసినదిగా తెలియ జేయటమైనది.

| Recovery of Stolen Mobiles through CEIR Portal – State Wise | | |
|---|---|---|
| **S.No.** | **Name of the State** | **No of Mobiles** |
| 1 | Andhra Pradesh | 504 |
| 2 | Odisha | 20 |
| 3 | Karnataka | 18 |
| 4 | Maharashtra | 16 |
| 5 | Rajasthan | 13 |
| 6 | Uttar Pradesh | 12 |
| 7 | Bihar | 10 |
| 8 | West Bengal | 7 |
| | **Grand Total** | **600** |